ప్రజాశక్తి

ఆదివారం 2 జులై 2023

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

విత్తన కొరత

- భరోసా కేంద్రాల నుంచి వెనుదిరుగుతున్న రైతులు
- సిద్ధం చేసిన నారుమడులు
- వర్షాలు పడితే ఆకుపోత

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాకు వరి విత్తనాలు సరిపడా రాలేదు. 11 రకాల వరి విత్తనాలు 23,387 క్వింటాళ్లకు ప్రతిపాదనలు పంపగా 15,364 క్వింటాళ్లు రైతు భరోసా కేంద్రాలకు చేరాయి. విత్తనాలు సరిపడా రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు పడితే ఆకులు పోయడానికి వారంతా మడులు సిద్ధంచేశారు. కొంతమంది రైతులు నీటి వనరులున్నచోట నారుపోశారు. వర్షాలు పడితే విత్తనాలకు ఒక్కసారి డిమాండ్ పెరగనుంది. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ నుంచి మండలాలకు విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయశాఖాధికారులు చెబుతున్నా, రైతు భరోసా కేంద్రాలకు వెళ్లిన రైతులు విత్తనాల్లేక వెనుదిరుగుతున్నారు.

ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాధారణ సాగు విస్తీర్ణం 1,45,655 ఎకరాలు ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరి సాగుకు సరిపడా 23,387 క్వింటాళ్ల వరి విత్తనాలకు ప్రతిపాదనలు పంపింది. ఖరీఫ్ ప్రారంభానికి విత్తనాలు అందిస్తామని ప్రభుత్వం చెప్పినా ఆ సమయానికి విత్తనాలు అందించలేకపోయింది. రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు లేకపోవడంతో రైతులు కొందరు ప్రయివేటు వ్యాపారుల వద్ద కొనుక్కొంటున్నారు. మరికొంతమంది రైతులు తయారుచేసిన మిగతా 2లో..

వరి విత్తన ప్రతిపాదనలు, వచ్చినవి (క్వింటాళ్లలో)

వరి విత్తనం	ప్రతిపాదన	వచ్చినవి
ఆర్‌జిఎల్ 2537	15,457.00	9644.70
ఎంటియు 1064	2294.00	1323.00
ఎంటియు 1061	727.00	543.90
బిపిటి 5204	2152.00	1670.00
బిపిటి 3291	1419.50	991.80
ఎంటియు 7029	435.00	333.30
ఎంటియు 1121	590.00	765.90
ఎన్ఎల్ఆర్ 34449	12.00	13.80
ఆర్ఎన్ఆర్ 15048	51.00	24.50
ఎంటియు 1224	100.00	2.40
ఎంటియు 1318	150.00	50.00
మొత్తం	**23,387.50**	**15,364**



తాళ్లపాలెంలోని రైతు భరోసా కేంద్రం నుంచి వరి విత్తనాలు తీసుకెళ్తున్న రైతులు



తోటలను పరిశీలిస్తున్న లోకనాథం, తదితరులు

గిరిజన, దళిత సాగుదారులకు న్యాయం చేయండి

- వెబ్‌ల్యాండ్ రికార్డుల్లోకి ఉర్లోవను చేర్చండి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం

ప్రజాశక్తి - రావికమతం

ఉర్లోవ రెవెన్యూ పరిధిలో జీడి మామిడి తోటలపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులు, దళితులు, ఇతర పేదలకు వెబ్‌ల్యాండ్ రికార్డుల విషయంలో న్యాయం చేయాలని, సాగు హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. శనివారం ఆయనతో పాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు కె.గోవిందరావులతో కూడిన ప్రతినిధి బృందం తొలుత కొమిరి గ్రామంలో సమావేశమైంది. అనంతరం ఉర్లోవ కొండకు పాదయాత్రగా వెళ్లారు. దళితులు, గిరిజనులు, ఇతర పేదలు వేసుకున్న తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సాగుదారులు తమ కష్టాలను నాయకులకు చెప్పుకున్నారు. 'రావికమతం మండలం కొమిరి గ్రామంలో 150 మంది గిరిజనులు, దళితులు, ఇతర పేదలకు ఉర్లోవ రెవెన్యూ పరిధిలో వి.మాడుగుల మండలంలో 2013లో ఐదు, ఆరు విడతల్లో 300 ఎకరాలకు డి - పట్టాలు పంపిణీ చేశారు. 2014 వెబ్ ల్యాండ్ రికార్డు నమోదైన తరువాత మిగతా 2లో..

నేడే గిరి ప్రదక్షిణ

వార్త 3లో..

'ఉక్కు' పరిరక్షణకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం

వార్త 2లో..

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

వార్త 8లో..



సభలో మాట్లాడుతున్న విశాఖ కలెక్టర్ మల్లికార్జున

జగనన్న సురక్షతో ప్రజలకు లబ్ధి

ప్రారంభ సభల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు వార్త 7లో..

చర్యల్లేని విచారణలు.. ఎవరి కోసం..?

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఉత్పత్తి వ్యయం కంటే ఎక్కువ రేటుకు అంగట్లో సులువుగా సరుకు అమ్ముకొనే నేర్పరుల దృష్టిలో మనిషి ప్రాణమూ ఒక సరుకే. తన కంపెనీలోని ప్రతి వస్తువుకూ ఒక నిర్ణీత రేటు ఉన్నట్లు మనిషి అవయవానికీ (గాయాల తీవ్రతను బట్టి) ధర ఉంటుంది. బ్రాండ్ లేదా గిరాకీని బట్టి వస్తువు ధర ఉన్నట్లే కంపెనీ స్థాయిని బట్టి ఇక్కడ ప్రాణానికి రేటు కట్టడం మారుతూ ఉంటుంది. ప్రమాదం జరిగిన ప్రతిసారీ మనకు ఎక్స్‌గ్రేషియా రూపంలో ఈ ధరలు బయటపడుతుంటాయి. అడిగేవారు లేకపోతే ఎంతోకొంత చెల్లించి వదులుకోవాలని యాజమాన్యాలు చూస్తుంటాయి. ఇక్కడ వ్యాపారం తప్ప మానవత్వమే కనబడదు. తన తప్పిదం, నిర్లక్ష్యం వల్ల ప్రాణం పోయిన కార్మిక కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం మానవత్వంగా పారిశ్రామికాధిపతులు, వీరి ప్రయోజనాలు కాపాడే ప్రభుత్వాలు చెప్పుకుంటాయి.

కుటుంబ భారాన్ని, బాధ్యతను తన భుజస్కందాలపై మోసిన వ్యక్తి ఇంట్లో లేకపోతే ఆ బరువు ఎవరు మోస్తారు ? ఆ బాధ్యత ఎవరు పడతారు ? అన్న ఇంకితం లేకుండా యాజమాన్యాలు, ప్రభుత్వాలు మాట్లాడు తున్నాయి. ప్రవర్తిస్తున్నాయి. పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాలతో జరిగిన మరణాలను హత్యాలుగానే భావించాల్సివుంది.



ఎందుకంటే యాజమాన్యాల ఉద్దేశ పూర్వక తప్పిదాలు వల్ల కోల్పోతున్న ప్రాణాలివి. శుక్రవారం అచ్యుతాపురం సెజ్ ప్రాంతంలోని డి నోటిపై ఏరియాలో సాహితీ ఫార్మాలో జరిగిన ప్రమాదంలో గాయాలైన ఏడుగురిలో ఇద్దరు చనిపోయారు. నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదంపై విచారణకు ఆదేశించకుండా ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఈ ప్రమాదంపై కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి విచారణకు ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ జాహ్నవి నేతృత్వాన వేసిన కమిటీ విచారణలో ఏమి తేల్చుతారో, యాజమాన్యంపై ఏ చర్య తీసుకుంటారో తెలీదుగానీ ప్రభుత్వ యంత్రాంగం నిర్వహిస్తున్న విచారణలపై విశ్వాసం సన్నగిల్లిపోతోంది. గతంలో పరిశ్రమల ప్రమాదాలపై వేసిన విచారణ కమిటీలు ఇచ్చిన నివేదికలు బహిర్గతం చేయకపోవడం, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోకపోవడం అపనమ్మకానికి ప్రధాన కారణం.

పరిశ్రమలను ప్రోత్సహించడం అంటే యాజమాన్యాల తప్పులను వెనుకేసుకురావడం కాకూడదు. కార్మికుల భద్రతకు పెద్దపీట వేసేలా చూడాలి. భద్రతపై నిర్లక్ష్యం ప్రదర్శించిన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ప్రమాణాలు పాటించకపోతే పరిశ్రమను నడపలేమన్న భయం మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

విత్తన కొరత

విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు.

కేజీకి పది రూపాయల చొప్పున 30 కేజీల వరి విత్తనాల బ్యాగుకు మూడు వందల రూపాయల రాయితీపై రైతుకు భరోసా కేంద్రాల్లో ఇస్తున్నారు. ఆధార్ కార్డు పట్టుకొని రైతు భరోసా కేంద్రాలకు రైతులు వెళితే సమాచారం నమోదు చేసుకొని ఎకరాకు ఒక బ్యాగు చొప్పున గరిష్టంగా నాలుగు ఎకరాలకు నాలుగు బ్యాగుల వరకు ఇస్తున్నారు. నాలుగు ఎకరాలకు మించి అవసరమైతే రైతు బయట విత్తనాలు కొనుక్కోవాల్సివుంది.

పెసర, మినుములు, కందులు, వేరుశనగ విత్తనాలు కేజీ కూడా జిల్లాకు చేరలేదు. మినుములు ఐపియు - 2 - 43 విత్తనాలు 20 క్వింటాళ్లు, పెసర ఐపిఎం - 2 - 14 విత్తనాలు 20 క్వింటాళ్లు, కందులు ఐఆర్‌జి 52 - 35 క్వింటాళ్లు, వేరుశనగ 35 క్వింటాళ్లకు ప్రతిపాదనలు పంపగా విత్తనాభివృద్ధి సంస్థ నుంచి అసలు రాలేదు.

గిరిజన, దళిత సాగుదారులకు న్యాయం చేయండి

ఉర్లోవ రెవెన్యూ విలేజ్ మ్యాప్ ఉన్నప్పటికీ సెటిల్‌మెంట్ రికార్డు లేదు. దీంతో వెబ్‌ల్యాండ్ రికార్డులో ఈ రెవెన్యూ విలేజ్ నమోదు కాలేదు. దీంతో అన్‌సెటిల్ విలేజ్‌గా ఈ ప్రాంతం ఉండిపోయింది. దీంతో పట్టాలు ఉన్నా ఫలితం లేకండా పోయాయి' అని పలువురు వాపోయారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా సమస్యపై విచారణ జరిపి డి - పట్టా సాగుదారులందరినీ వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తున్నటువంటి అన్ని సంక్షేమ పథకాలనూ ఉర్లోవ రెవెన్యూ పరిధిలో వారికి అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ భూమి - మా హామీకి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా ఉర్లోవ రెవెన్యూ అన్‌సెటిల్డ్ విలేజ్ కావడంతో సాగుదారులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు.

అభివృద్ధి పేరు మీద మైనింగ్ కంపెనీలకు లీజులిస్తున్నారని, లీజులిస్తున్న ఏరియాలో గిరిజనులు జీడి తోటలపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. దీంతో మైనింగ్ కంపెనీలు గిరిజనులను అన్యాయంగా నెట్టేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న రీ సర్వే ద్వారా ఉర్లోవను సెటిల్ విలేజ్‌గా నమోదు చేసి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సోలేం లక్ష్మి, రాజు బాబు, జగన్నాథం, పలువురు సాగుదారులు పాల్గొన్నారు

చర్యల్లేని విచారణలు.. ఎవరి కోసం.. ?

కలిగించాలి. పరవాడ ఫార్మాలోని లారస్ ల్యాబ్ మూడో యూనిట్, ఆరో బ్లాకులో జరిగిన ప్రమాదం, నక్కపల్లి హెటిరో డ్రగ్స్, సాయినార్, స్మైల్ ఎక్స్ కంపెనీ, బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సెటీలో సీడ్స్ కంపెనీలో 2022 జూన్ 3, ఆగస్టు 2 తేదీల్లో జరిగిన ప్రమాదాల్లో యాజమాన్య వైఫల్యాలను అధికారులు ఎత్తిచూపారు. అయినా వారిపై చెప్పుకోదగ్గ చర్యల్లేవు. 2020 మేలో విశాఖ నగరంలోని గోపాలపట్నం వద్ద ఎల్‌జి పాలిమర్స్‌లో జరిగిన ప్రమాదంలో 12 మంది మృతిచెందినప్పుడు ప్రభుత్వం పరిశ్రమల్లో తనిఖీలకు అదేశించినపుడు ఉమ్మడి జిల్లాలో 121 పరిశ్రమల్లో లోపాలున్నట్లు గుర్తించారు. అయినప్పటికీ లోపాల పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించలేదు. ఈ ఉదాసీనత తరుచూ ప్రమాదాలకు, కార్మికుల మరణాలకు, గాయాలు పాలు కావడానికి దారితీస్తోంది.

'ఉక్కు' పరిరక్షణకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం

పోరాట కమిటీ నేతలు స్పష్టీకరణ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకునేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నట్టు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 870వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఎస్ఎంఎస్ - 1 విభాగానికి చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం రెండేళ్ల నుంచీ ఉద్యమం కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో మిగిలి ఉన్న ఒకే ఒక భారీ పరిశ్రమ స్టీల్‌ప్లాంట్ అని, దాన్ని కాపాడుకోవడానికే అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ ప్లాంట్ కోసం భూములు త్యాగం చేసిన వారికి నేటికీ ఉద్యోగాలు రాలేదని, వారందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యమం దేశ నలుమూలలకూ పాకిందని, దీన్ని గుర్తించైనా కేంద్రం వెనక్కు తగ్గాలని అన్నారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.రామకృష్ణ, కె.రాజబాబు, జివి.సుబ్బయ్య, రమణమూర్తి, బి.అప్పారావు, పూర్ణచంద్రరావు, ఎన్‌వి.రమణ, గుమ్మడి నరేంద్ర, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S 9/2023

బిట్వీన్

ఆళ్ళవరపు వెంకటరమణ మరియొకరు ...**వాదులు**

అండ్

శ్రీకాకుళం సత్యనారాయణ మరియొకరు ...**ప్రతివాదులు**

1,2 ప్రతివాదులకు సమన్లు

1) శ్రీకాకుళం సత్యనారాయణ
S/o లేటు లచ్చన్న, హిందూ,
వయసు 61 సం॥లు డోర్.నెం.1-21
కుమ్మరవీధి, వాడ్రాపల్లి విలేజ్,
మునగపాక మండలం, అనకాపల్లి జిల్లా.

2) శ్రీకాకుళం పూర్ణచంద్రరావు
S/o సత్యనారాయణ, హిందూ,
వయసు 43 సం॥లు, -డిటో-

పై నెంబరు దావాలో కోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **12-07-2023 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉ 10:30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడును.

అడపా సుధాకర్
అడ్వకేట్, అనకాపల్లి

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A 9/2023 IN O.S 9/2023

బిట్వీన్

ఆళ్ళవరపు వెంకటరమణ మరియొకరు ...**పిటీషినర్స్**

అండ్

శ్రీకాకుళం సత్యనారాయణ మరియొకరు ...**రెస్పాండెంట్స్**

1,2 రెస్పాండెంట్లకు నోటీసులు

1) శ్రీకాకుళం సత్యనారాయణ
S/o లేటు లచ్చన్న, హిందూ,
వయసు 61 సం॥లు డోర్.నెం.1-21
కుమ్మరవీధి, వాడ్రాపల్లి విలేజ్,
మునగపాక మండలం, అనకాపల్లి జిల్లా.

2) శ్రీకాకుళం పూర్ణచంద్రరావు
S/o సత్యనారాయణ, హిందూ,
వయసు 43 సం॥లు, -డిటో-

పై నెంబరు I.A లో కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **12-07-2023 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉ 10:30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు I.A తీర్మానించబడును.

అడపా సుధాకర్
అడ్వకేట్, అనకాపల్లి

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
I.A.178/2022 in O.S.425/2019

Between :
State Bank of India, RACPC-1
Visakhapatnam, Rep. by its Manager ...Petitioner / Plaintiff
And
Ajay Kumar Dugar ...Respondent / Defendant

NOTICE

To,
Respondent No.2 :
Ajay Kumar Dugar,
S/o. Kantilal Dugar, aged 33 years,
R/at. H.No.26-24-11/1, Chaithanya Nagar, Near R.K. Hospital,Chinna Gantyada, Old Gajuwaka,
Visakhapatnam-530026.

Take notice that the Application filed by the above is posted for hearing at **10:30 A.M.,** on **09-08-2023** before the Hon'ble Court and if you want to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to show cause the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)

V. VISWANADHAM,
Advocate
Visakhapatnam, **Cell : 9989032163**

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : BHEEMUNIPATNAM
I.A. 587/2022 in O.S.272/2020

Between :
Matta Venkata Gopalakrishna (died) and others ...Petitioners / Plaintiffs
And
Konada Danavamma @ Danhalakshmi ..Respondent / Defendant

NOTICE

To,
Respondent :
Konada Danavamma @ Danhalakshmi,
W/o. Nookaraju, R/at D.No. 20-112-3,
Chengalaraopeta, China Bazar,
Beside Subrahmanyam Doctor Clinic,
Visakhapatnam-530001.

The above named petitioners have filed the above interlocutory application against you under Section 5 of Limitation Act to condone the delay of 324 days in filing the petition to implead the legal heirs of the deceased plaintiff. The above application stands posted to **18-07-2023** at **10: 30 A.M.** for your appearance before the Hon'ble Court. You are hereby informed to attend before the above Court on the said date with relevant records either yourself in person or through an Advocate duly instructed by you, failing which the matter will be decided accordingly as per the material available in your absence.

MKS ASSOCIATES
M.S. VENKATESH, M.K. SRINIVAS & M. KAUSHIK
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : BHEEMUNIPATNAM
O.S.207/2019

Between :
Smt. Reddy Lakshmi Soujanya..Plaintiff
And
1) Smt. Lingam Seethadevi
2) Sri Tatala Bhaskara Reddy ...Defendants

SUMMONS

To,
Defendant No.1 :
Smt. Lingam Seethadevi,
W/o. Sri Lingam Appayya, R/at
Quarter No. F-4, Type-II, Block No.7,
Saligramapuram, Visakhapatnam.

Take notice that the above name plaintiff has instituted the above suit against you and another for cancellation of the registered Sale Deed dated 12-10-2006 vide document No.5824/2006 in the office of the Joint Sub-Registrar, Gopalapatnam and Sale Agreement and General Power of Attorney vide., document No. 5955/2006 dated 19-10-2006 registered in the office of the Joint Sub-Registrar, Gopalapatnam, since they were came into existence with the illegal methods and direct the concerned Registrar office to implement the orders of the Hon'ble Court to mate a not of the cancellation : For costs of the suit and for such other and further relief or relives as are deemed fit in the circumstances of the case: You are hereby summoned to appear in the above Court in person or through by a pleader duly instructed and able to answer all material questions relating to the above suit on **25-07-2023** at **10:30 A.M.** In default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

U.S.V. PRASAD, P. SUKUMAR RAO
Advocates
Visakhapatnam, **Cell: 9866022537.**

NOTICE

In The Court Of The Senior Civil Judge :: Tadepalligudem
I.A.No. 889/2019
In A.S.No. 2/2012

Between:
1) Edupalli Padmavathi (Died) (Appellant)
2) Edupalli Rama Rao and Others
...Petitioners /Proposed Parties
AND
1) Edupalli Durga Rao (Died)
2) Edupalli Ratna Jayalakshmi and Others
...Respondents /Respondents

TO: Respondent No-5:
5) Killadi Achanna Naidu, S/o. Sanyasinaidu, Age 44 Years, Male, Hindu, D.No. 6-77, Naidupalem, Narsipatnam PJCJ, Presently Anakapalli Dist.

Please take notice that the abve I.A.No. 889/2019 to implead the respndents 2 to 7 as respondents 2 to 7 in the appeal and also to order for all consequential amendments as prayed for. The matter is posted for the appearance of the above respondents 4 to 7 on **Dt.06-07-2023 form 10:30 A.M.** onwards, n which day you may appear in person or through your advocate and file your objections /pleadings if any. Otherwise the matter will be adjudicated according to law in your absence.

G.SYAM PRASAD MUKHERJEE
N.SURYA MANI
Tadepalligudem, Advocates,
14-6-23. Tadepalligudem.

NOTICE

In The Court Of The Senior Civil Judge :: Tadepalligudem
I.A.No. 892/2019
In A.S.No. 2/2012

Between:
1) Edupalli Padmavathi (Died) (Appellant)
2) Edupalli Rama Rao and Others
...Petitioners /Proposed Parties
AND
1) Edupalli Durga Rao (Died)
2) Edupalli Ratna Jayalakshmi and Others
...Respondents /Respondents

TO: Respondent No-5:
5) Killadi Achannan Naidu, S/o. Sanyasinaidu, Age 44 Years, Male, Hindu, D.No. 6-77, Naidupalem, Narsipatnam PJCJ.
6) Killadi Varshini, D/o. Achannan Naidu, Age 12 Years, Female, Hindu, D.No. 6-77, Naidupalem, Narsipatnam PJCJ.
7) Killadi Charan, S/o. Achannan Naidu, Age 10 Years, Male, Hindu, D.No. 6-77, Naidupalem, Narsipatnam PJCJ.
(6 to 7 Respondents being minors represented by natural friend and next friend and guardian 5th respondent)

Please take notice that the abve I.A.No. 891/2019 to implead the respndents 2 to 7 as respondents 2 to 7 in the appeal and also to order for all consequential amendments as prayed for. The matter is posted for the appearance of the above respondents 4 to 7 on **Dt.06-07-2023 form 10:30 A.M.** onwards, n which day you may appear in person or through your advocate and file your objections /pleadings if any. Otherwise the matter will be adjudicated according to law in your absence.

G.SYAM PRASAD MUKHERJEE
N.SURYA MANI
Tadepalligudem, Advocates,
14-6-23. Tadepalligudem.

NOTICE

In The Court Of The Senior Civil Judge :: Tadepalligudem
I.A.No. 890/2019
In A.S.No. 2/2012

Between:
1) Edupalli Padmavathi (Died) (Appellant)
2) Edupalli Rama Rao and Others
...Petitioners /Proposed Parties
AND
1) Edupalli Durga Rao (Died)
2) Edupalli Ratna Jayalakshmi and Others
...Respondents /Respondents

TO: Respondent No-5:
5) Killadi Achannan Naidu, S/o. Sanyasinaidu, Age 44 Years, Male, Hindu, D.No. 6-77, Naidupalem, Narsipatnam PJCJ, Presently Anakapalli Dist.
6) Killadi Varshini, D/o. Achannan Naidu, Age 12 Years, Female, Hindu, D.No. 6-77, Naidupalem, Narsipatnam PJCJ, Presently Anakapalli Dist.
7) Killadi Charan, S/o. Achannan Naidu, Age 10 Years, Male, Hindu, D.No. 6-77, Naidupalem, Narsipatnam PJCJ, Presently Anakapalli Dist.
(6 to 7 Respondents being minors represented by natural friend and next friend and guardian 5th respondent)

Please take notice that the abve I.A.No. 890/2019 to implead the respndents 2 to 7 as respondents 2 to 7 in the appeal and also to order for all consequential amendments as prayed for. The matter is posted for the appearance of the above respondents 4 to 7 on **Dt.06-07-2023 form 10:30 A.M.** onwards, n which day you may appear in person or through your advocate and file your objections /pleadings if any. Otherwise the matter will be adjudicated according to law in your absence.

G.SYAM PRASAD MUKHERJEE
N.SURYA MANI
Tadepalligudem, Advocates,
14-6-23. Tadepalligudem.

NOTICE

In The Court Of The Senior Civil Judge :: Tadepalligudem
I.A.No. 891/2019
In A.S.No. 2/2012

Between:
1) Edupalli Padmavathi (Died) (Appellant)
2) Edupalli Rama Rao and Others
...Petitioners /Proposed Parties
AND
1) Edupalli Durga Rao (Died)
2) Edupalli Ratna Jayalakshmi and Others
...Respondents /Respondents

TO: Respondent No-5:
5) Killadi Achannan Naidu, S/o. Sanyasinaidu, Age 44 Years, Male, Hindu, D.No. 6-77, Naidupalem, Narsipatnam PJCJ, Presently Anakapalli Dist.
6) Killadi Varshini, D/o. Achannan Naidu, Age 12 Years, Female, Hindu, D.No. 6-77, Naidupalem, Narsipatnam PJCJ, Presently Anakapalli Dist.
7) Killadi Charan, S/o. Achannan Naidu, Age 10 Years, Male, Hindu, D.No. 6-77, Naidupalem, Narsipatnam PJCJ, Presently Anakapalli Dist.
(6 to 7 Respondents being minors represented by natural friend and next friend and guardian 5th respondent)

Please take notice that the abve I.A.No. 891/2019 to implead the respndents 2 to 7 as respondents 2 to 7 in the appeal and also to order for all consequential amendments as prayed for. The matter is posted for the appearance of the above respondents 4 to 7 on **Dt.06-07-2023 form 10:30 A.M.** onwards, n which day you may appear in person or through your advocate and file your objections /pleadings if any. Otherwise the matter will be adjudicated according to law in your absence.

G.SYAM PRASAD MUKHERJEE
N.SURYA MANI
Tadepalligudem, Advocates,
14-6-23. Tadepalligudem.

మా భూమి ఇప్పించాలంటూ రైతుల ధర్నా

ప్రజాశక్తి-పద్మనాభం : పూర్వీకుల నుంచి సాగుచేసుకుంటున్న భూమిని తమకు ఇప్పించాలని కోరుతూ పద్మనాభం మండలంలోని బర్లపేట గ్రామ రైతులు శనివారం ఆ భూముల వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, గ్రామానికి చెందిన సుమారు 32 మంది రైతులు పూర్వం నుంచి సర్వే నెంబర్ 42/1, 42/2లోని భూములను సాగు చేసుకొని జీవనం సాగించేవారమని తెలిపారు. ఈ భూమిలో తమ పూర్వీకులు మెట్ట పంటలైన చోడి, మిరప, గంటి తదితర పంటలు పండించే వారని పేర్కొన్నారు. ఈ భూములను తమ తల్లిదండ్రుల పేరుమీద ప్రభుత్వం ఇచ్చిందిని, ఈ భూమిని కాళీ చేయాలని, లేకుంటే కేసులు పెడతానని రూపాకుల రవికుమార్ హెచ్చరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై గతంలో కొందరు రైతులు ఎదురుతిరిగితే పోలీసు కేసులు పెట్టించి తిప్పారని, దానికి భయపడి తమ పూర్వీకులు వదులుకున్నారని తెలిపారు. సామాజిక సేవ ముసుగులో రూపాకుల రవికుమార్ భూకబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి పేరు చెప్పి మోసం చేస్తున్నరన్నారు. అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి నాయ్యం చేయాలని రైతులు కోరారు. ఈ వివాదంపై సోమవారం స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తామని తెలిపారు.



భూమి వద్ద ధర్నా చేస్తున్న రైతులు

తహశీల్దార్ వివరణ

బర్లపేట గ్రామంలోని సర్వే నెంబర్ 42/1, 42/2లో సుమారు 12 ఎకరాల భూమిని స్వాతంత్ర్య సమరయోధులకు ప్రభుత్వం ఇచ్చిందని తహశీల్దార్ తోట శ్రీవల్లి తెలిపారు. 42/2 సర్వే నెంబర్‌లో 2.82 ఎకరాలను రూపాకుల విశాలాక్షికి, 41/1 సర్వే నెంబర్‌లో 9.28 ఎకరాలను రూపాకుల సుబ్రమణ్యానికి 1989లో ప్రభుత్వం ఇచ్చిందని వివరించారు. ఈ భూములపై తాము పండించుకునేవారమని ఆ గ్రామ రైతులు కొందరు శుక్రవారం తనకు వినతిపత్రం ఇచ్చారని తెలిపారు.

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- కోటవురట్ల: ఉరి వేసుకుని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో సుంకపూరు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పారుపల్లి చక్రపాణి(19) ఐటిఐ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. చక్రపాణి మద్యానికి బానిస కావడంతో శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో, మనస్థాపానికి గురై సమీపంలో పశువుల పాక వద్ద చెట్టుకు రాత్రి సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆరు కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి- చీడికాడ: అక్రమంగా గంజాయి తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని 6కిలోలు స్వాధీన పరుచుకున్నట్లు స్థానిక ఎస్సై పి రామారావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులకు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చీడికాడ మండలం అప్పలరాజుపురం గ్రామ సమీపంలో ఎస్సైకు అందిన సమాచారం మేరకు సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. విజయరామరాజుపేటకు వెళ్ళుటకు సిద్ధంగా ఉన్న అనుమానాస్పద వ్యక్తుల లగేజ్ బ్యాగ్‌ను తనిఖీ చేయగా 6 కేజీల గంజాయి లభ్యమయ్యిందన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వీరిలో ఐదుగురు తమిళనాడుకు చెందిన వారు కాగా, ఒకరు పెదబయలుకు చెందినవారని ఎస్ఐ తెలిపారు.

ఇదిలా ఉండగా మరో ఘటనలో కోనాం చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 9 బీర్ బాటిల్‌లు సీజ్ చేసి వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రామారావు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం, గంభీరం పంచాయతీ బోయిపాలెం బ్రిడ్జి ఈస్టర్ విశాఖ పాఠశాల పక్కన గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందాడు. బోయపాలెం బ్రిడ్జి పక్కన ఓ వృద్ధుడు మృతి చెందిఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సుమారు 65 నుంచి 70 సంవత్సరాలు వయసు ఉంటుందని నిర్ధారించారు. స్థానికంగా భిక్షాటన చేసేవాడని కొంతమంది తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భీమిలి సిహెచ్‌సికి ఇద్దరు వైద్యులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు వైద్యులు బదిలీపై వచ్చారు. గత కొంతకాలంగా ఇక్కడి ఆసుపత్రిలో స్త్రీ వైద్య నిపుణులుగా పనిచేసిన డాక్టర్ సి హెచ్.కనకదుర్గ మేలో ఉద్యోగ విరమణ చేశారు. ఆమె స్థానంలో అగనంపూడి ఏరియా ఆసుపత్రి నుంచి గైనకాలజిస్ట్ డాక్టర్ పి.విజయశ్రీ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇదే ఆసుపత్రిలో దంత వైద్య నిపుణులుగా పని చేసిన డాక్టర్ డి.సిద్ధార్థకుమార్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం సిహెచ్‌సికి బదిలీ అయ్యారు. ఈ స్థానంలో యలమంచిలి 50 పడకల ఆసుపత్రి (సిహెచ్‌సి) నుంచి దంత వైద్య నిపుణులు డాక్టర్ బి.సురేఖ ఇక్కడకు బదిలీపై వచ్చారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని తునివలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుడు, ఎపి ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు అవనాపు ఆరుణ్‌కుమార్ సమకూర్చిన సుమారు రూ.10 వేలు విలువైన నోటు బుక్‌లు, కాపీరైట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లను విద్యార్థులకు స్థానిక సర్పంచ్ సుంకర పైడిరాజు, ఎంపిటిసి సభ్యులు సూర్యనారాయణ పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు నరసింగరావును సత్కరించారు. అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాబూలాల్, జానకీరామ్ నాయుడు, సుంకర బంగారప్పడు పాల్గొన్నారు.

పాండ్రంగి కార్యదర్శికి సన్మానం

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని పాండ్రంగి గ్రామ కార్యదర్శిగా బదిలీపై వచ్చిన వై.శ్రీనివాసరావును సర్పంచ్ పి.ఝన్సీమహేష్ సచివాలయంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ, అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

125 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యాన చిన్నబజారులోని ఫౌండేషన్ కార్యాలయం వద్ద శనివారం మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 125 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు జరిపారు. గర్భాశయ, రొమ్ము కేన్సర్ సంబంధిత పరీక్షలు చేశారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు లీల, అంకాలజిస్ట్ జ్యోతి వైద్య పరీక్షలు చేశారు. వికాస తరంగణి, మహిళా ఆరోగ్య వికాస్ సంస్థల సభ్యులు సహకారం అందించారు. ఫౌండేషన్ చైర్మన్ కె.శ్రీరామచంద్రమూర్తి, ప్రతినిధులు శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడే గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్న కొండ చుట్టూ ఆదివారం చేపట్టే సింహగిరి ప్రదక్షిణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సింహగిరి చుట్టూ 32 కిలోమీటర్ల గిరిప్రదక్షిణకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తొలి పావంచ వద్ద ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటుచేసి భక్తుల కొబ్బరికాయలు కొట్టేందుకు వీలుగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుంచి గిరిప్రదక్షిణకు భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం స్వామివారి రథాన్ని అనువంశిక ధర్మకర్త ప్రారంభించడంతో అధికారికంగా గిరిప్రదక్షిణ ప్రారంభమవుతుంది. సుమారు 32 కిలోమీటర్లు గిరిప్రదక్షిణ జరిగే ప్రదేశాల్లో ప్రతి అర కిలోమీటర్‌కు ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటుచేసి విశ్రాంతి తీసుకునేందుకు కుర్చీలు, టేబుళ్లు ఏర్పాటుచేశారు. కొండ చుట్టూ సుమారు 200 తాత్కాలిక మరుగుదొడ్లు, వాటికి నిరంతరం నీరు అందేలా ట్యాంకర్లను అందుబాటులో ఉంచుతున్నారు. జోడిగుళ్లపాలెం, అప్పుగర్ పరిసర సముద్ర ప్రాంతాల్లో గజ ఈతగాలను అందుబాటులో ఉంచారు. 32 కిలోమీటర్ల చుట్టూ రోడ్లపై విద్యుత్ దీపాలంకరణ చేశారు. సుమారు 6 నుంచి 7 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తూ ఏర్పాట్లుచేశారు. ఎక్కడికక్కడ అంబులెన్స్‌లు, వైద్య శిబిరాలను అందుబాటులో ఉంచుతున్నారు. అగ్నిమాపక వాహనాలను కూడా అందుబాటులో ఉంచారు. గిరి ప్రదక్షిణ జరిగే ప్రదేశాలలో పడే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా శానిటేషన్ సిబ్బందిని సిద్ధంచేశారు. గిరిప్రదక్షిణ చేసి వచ్చే భక్తులు సింహగిరి చేరుకునేందుకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. వాహనాల వల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా హనుమంతువాక, శొంఠ్యాం నుంచి వచ్చే వాహనాలను ఆడవివరం జంక్షన్ వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశారు. గోపాలపట్నం, వేపగుంట మీద వచ్చే వాహనాలను గోశాల వద్ద నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టారు.

డయాలసిస్ రోగులకు ఫించన్ అందజేత

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీ, లక్ష్మీనగర్‌కు చెందిన డయాలసిస్ రోగి యండిరెడ్డి మరిడయ్యకు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ శనివారం వైఎస్ఆర్ పింఛన్ రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కన్వీనర్ బేత దుర్గారావు పాల్గొన్నారు.

పిఎం పాలెం : జివిఎంసి 6వ వార్డు పరిధి ఆర్‌హెచ్ కాలనీలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వడ్డాది సూరిబాబుకు ప్రతి నెలా డయాలసిస్ చికిత్స నిమిత్తం రూ.10 వేలు పెన్షన్ జులై నెల నుంచి అందజేస్తున్నట్లు స్థానిక వైసిపి నేతలు చెప్పారు. ఈ పెన్షన్‌ను శనివారం సూరిబాబుకు అందజేశారు. ఆ కార్యక్రమంలో 6వ వార్డు అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, గాదె రోశిరెడ్డి, కొండపల్లి వరలక్ష్మి, ఈశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కారు బోల్తా: యువకుడు మృతి

నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక బీచ్ రోడ్డు మార్టిన్ క్లే రెస్టారెంట్ మలుపు వద్ద శుక్రవారం రాత్రి సుమారు 11 గంటలు దాటాక అదుపు తప్పి కారు బోల్తా పడిన ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. కారు డ్రైవర్‌తో పాటు అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. భీమిలి ఎస్ఐ భరత్‌కుమార్‌రాజు కథనం ప్రకారం... మధురవాడ నుంచి అతి వేగంగా భీమిలి వైపు వస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారు వెనుక కూర్చున్న విజయనగరం జిల్లా బొబ్బిలి సోమావారి వీధికి చెందిన గుంటిరెడ్డి ఉదయ్ కుమార్ (27) తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కారు డ్రైవ్ చేస్తున్న మధురవాడకు చెందిన కె.యధుభూషణరావు, కారులో ప్రయాణిస్తున్న కె.వెంకటరమణ, కె.శ్రావణ్‌కుమార్, సింహాచలం, శ్రీనివాసనగర్‌కు చెందిన నాగపూరి ఆనంద రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఆనందరాజు భీమిలి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మిగిలిన ముగ్గురు గీతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆనందరాజు ఫిర్యాదు మేరకు ఎస్ఐ భరత్‌కుమార్‌రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- పెందుర్తి : 95వ వార్డు పరిధి పాపయ్యరాజుపాలెం వద్ద రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం... పెందుర్తి వైపు నుంచి జీడి ప్రసాదరావు సన్యాసమ్మ ద్విచక్రవాహనంపై వస్తుండగా పాపారాయపాలెం పెట్రోల్ బంకు వద్ద కుక్క అడ్డు రావడంతో బ్రేక్ వేశారు. అదే సమయంలో వెనుక నుంచి నుంచి వస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ కొంత దూరం వెళ్లి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108లో హాస్పిటల్‌కు తరలించారు.

చొక్కాకుల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సీతమ్మధార : బాలయ్య శాస్త్రి లే-అవుట్‌లోని చొక్కాకుల వెంకటరావు స్వగృహంలో చొక్కాకుల వెంకటరావు జన్మదినం సందర్భంగా చొక్కాకుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనీల్‌కుమార్‌రాజు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. చొక్కాకుల వెంకటరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనీల్‌కుమార్ రాజును నాయకులు, కార్యకర్తలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి, గౌతమ ప్రసన్న, చొక్కాకుల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి సిహెచ్.రామకృష్ణ, పోక్సో కోర్టు స్పెషల్ పిపి కరణం కృష్ణ, వైసిపి నాయకులు కిరణ్ రాజు, కొటకల కుమార్, భగాది విజయ్‌కుమార్, రొంగలి బుచ్చెమునాయుడు, ఆదిరెడ్డి అప్పారావు, కోరుబిల్లి విజయ్ కుమార్, వసంతాల అప్పారావు, సారిపల్లి సంతోష్ కుమార్, కంటిపాము గురువోజి, నేపాల్ శ్రీను, కోరుబిల్లి నర్సింగ్, తర్రా సతీష్, రాజేష్, గోవింద, రమణ, మహేష్, శ్యాము తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమానికి అదానీ గంగవరం పోర్టు చర్యలు'

ప్రజాశక్తి -గాజువాక : కార్మికుల సంక్షేమం పట్ల అదాన్ని గంగవరం పోర్టు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో యాజమాన్యం ప్రతినిధులు పేర్కొన్నారు. గంగవరం ఓడరేవు యాజమాన్యం గతంలో ఎన్నడూ చేయని వార్షిక ఆరోగ్య తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇది ఆర్ అండ్ ఆర్ ఉద్యోగులందరికీ వర్తిస్తుందని వివరించారు. దాదాపు రూ.15 లక్షలు పెట్టుబడి పెడుతున్నట్లు తెలిపారు. గంగవరం ఓడరేవు యాజమాన్యం చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు రాబోయే సంవత్సరాల్లో కూడా కొనసాగుతాయని పేర్కొన్నారు. కంపెనీ పురోగతిలో భాగస్వామ్యం ద్వారా ఉద్యోగులు సానుకూలంగా సహకరించాలని కోరారు.

ఘనంగా చింతలపూడి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- గాజువాక : గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య జన్మదిన వేడుకలు శనివారం సమతానగర్‌లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటికి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వెంకటరామయ్య జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరై చింతలపూడితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, వైసిపి విశాఖ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, మాజీ మంత్రి బాలరాజు, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తిరెడ్డి, తైనాల విజయ్ కుమార్, వైసిపి గాజువాక ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, ఉరుకూటి చందు, తదితరులు పాల్గొని చింతలపూడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్‌గా అబ్రహం వర్గీస్

ప్రజాశక్తి-కరాస: నేవల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరేటరీ (ఎన్ఎస్‌టిఎల్) నూతన డైరెక్టర్‌గా డాక్టర్ అబ్రహం వర్గీస్ బాధ్యతలు స్వీకరించారు. ఐఐటీ ఢిల్లీ పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ అబ్రహం ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో డాక్టరేట్ చేశారు. అతను నౌకాదళ వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధిలో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగి ఉన్నారు. ప్రయోగశాలలో నీటి అడుగున ఆయుధాల స్వదేశీ అభివృద్ధికి నాయకత్వం వహించారు. ఐఈఈఈ విశాఖపట్నం బే సెక్షన్ చైర్మన్, అనేక ప్రొఫెషనల్ సొసైటీల ఫెలోగా ఉన్నారు. డిఆర్‌డిఒ నేవల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వై.శ్రీనివాసరావు స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.

ట్యాంక్ బండ్ తరహాలో చిల్లపేట చెరువు: ముత్తంశెట్టి

ప్రజాశక్తి -తగరపువలస : మూడు నెలల వ్యవధిలో స్థానిక చిల్లపేట చెరువును హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఏపి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ నిధులు రూ.6.50 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు పునరుద్ధరణ పనులకు శని వారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, చెరువులో నుంచి మురుగు నీరు బయటకు వెళ్లేలా అవుట్‌లెట్ ఏర్పాటుచేయాలని జివిఎంసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల్లో తాను హామీ ఇచ్చిన చిల్లపేటచెరువు అభివృద్ధితో పాటు త్వరలోనే ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్‌ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. భీమిలి, తగరపువలస ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఆర్‌టిసి బస్సు కాంప్లెక్స్ ఏర్పాటు ఎంతైనా అవసరం అని స్పష్టం చేశారు. ఈ సభలో జివిఎంసి ఒకటో వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మ, కో-ఆప్షన్ సభ్యులు కొప్పల ప్రభావతి, జివిఎంసి ఇఇ మత్స్యరాజు, ఒకటో వార్డు వైసిపి అధ్యక్షులు జగుపిళ్ల ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు జివి.రమణ, ఉప్పాడ నాగేశ్వరరావు, వైసిపి నాయకులు కొప్పల రమేష్, సిహెచ్ భాస్కరరెడ్డి, జి.మధునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖలోని పలు ఆసుపత్రుల్లో శనివారం డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు.

భీమునిపట్నం : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎం.ఫణికుమార్ కేక్ కట్ చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మైలపల్లి లక్ష్మణరావు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ, వైసిపి నాయకులు అలిపిల్లి నరసింగరావు, గుండాసు మధునాయుడు, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తి : ఆదర్శ డిగ్రీ కళాశాలలో డాక్టర్స్ డేని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఇ.ఫ్లోరా, వైస్ ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ, వైద్యుల సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిఎం.పాలెం : డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ బొడ్డేపల్లి శ్రీనివాస్, డాక్టర్ పైడి కార్తిక్‌ను పిఎం.పాలెం సమీపంలో ఉన్న తులసినగర్ వాకర్స్ పార్క్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవిఎన్‌వి.బ్రహ్మాజి, సెక్రటరీ ఎ.శ్రీనివాసరెడ్డి, గౌరవాధ్యక్షులు డాక్టర్ గాదె రోశిరెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార : డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ ప్రాంతీయ వైద్య కళాశాల సూపరింటెండెంట్ విశ్వమిత్రను ప్రభుత్వ నేత్ర వైద్య కళాశాలలో సత్కరించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బుజ్జిరాజు, కెజిహెచ్ సూపరింటెండెంట్ శివానంద హాజరై సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.



జ్ఞాపిక అందజేస్తున్న శ్రీనివాస్

పరవాడ : ఎన్‌టీపీసీ సింహాద్రిలోని జీవన్ రేఖ ఆస్పత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా టెలిమెడిసిన్ యూనిట్‌ను ముఖ్య అతిథి సింహాద్రి ప్రాజెక్ట్ హెడ్ ఎస్ కె సిన్హా ప్రారంభించారు. సింహాద్రి సిఎమ్ఓ డాక్టర్ ఏకే దాస్ మహాపాత్ర ప్రముఖులకు స్వాగతం పలికారు. జాతీయ వైద్యుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత, నేటి వైద్య విజ్ఞాన ప్రపంచంలో టెలిమెడిసిన్ పాత్ర గురించి వివరించారు. ఈ సందర్భంగా సింహాద్రి హెచ్ఓపి. ఎస్‌కె సిన్హా మాట్లాడుతూ నిస్వార్థ సేవలందిస్తున్న వైద్యుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిజి 3 సిజిఎమ్ ఎస్ గోవిందరాజన్, జిఎమ్ డిపి పాత్ర , సిఎండ్ఎమ్ సిపిజి3. ఆర్ఆర్ పరిదా, హెచ్ఆర్ హెడ్ శ్రీమతి రుమా డి శర్మ, సిఐఎస్ఎఫ్ డిసి వి కె ప్రభాకర్, డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది యూనియన్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

కేర్ బాల వికాస్‌కు విశేష స్పందన

ఎంవిపి.కాలనీ : డాక్టర్స్ డేను పురస్కరించుకుని ఆరిలోవలోని కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యాన కేర్ బాల వికాస్ పేరిట ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. దీనికి విశేష స్పందన లభించింది. చిత్ర లేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించగా పెద్ద ఎత్తున వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రముఖ డ్రాయింగ్ టీచర్ ఉమామహేశ్వరరావు, ఎవిఎన్.కాలేజీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణవేణిల పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ జిఎస్ఆర్.మూర్తి, డాక్టర్ సివి.రావు, డాక్టర్ కుమార్, డాక్టర్ ఎస్‌విఎస్.మోహన్, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ మురళీ మోహన్, డాక్టర్ ప్రభాకర్‌రావు, డాక్టర్ లక్ష్మి, రాణి, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరికీ, వైద్యులకూ ఆసుపత్రి పరిపాలనాధికారి వి.శ్రీనివాస్ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

సత్యం మాస్టారుకు పరామర్శ



సత్యం మాస్టారును పరామర్శిస్తున్న రోజా

ప్రజాశక్తి - గాజువాక : శ్రీకాకుళం జిల్లాలో సుదీర్ఘకాలం సిపిఎం పోరాటాలు నడిపి, పార్టీ విస్తరణకు విశేషంగా కృషి చేసి ప్రస్తుతం విశాఖలోని తోకాడ సమైక్య అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న కొల్లి సత్యనారాయణ (సత్యం మాస్టారు)ను ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి.రోజా శనివారం పరామర్శించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం జిల్లాలో పార్టీ నిర్మాణం, చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సమైక్య అపార్టుమెంట్ మహిళా నాయకులు పద్మ, వరలక్ష్మి, సమైక్య అపార్టుమెంట్ అసోసియేషన్ నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, తవిటయ్య, శ్రీనివాస్ చౌదరి పాల్గొన్నారు. అలాగే పోరాట వీరుడు తామాడ గణపతి కుమారుడు తామాడ మధు సమైక్య అపార్టుమెంట్‌కు వచ్చి సత్యం మాస్టారును, రోజాను కలిశారు.

నేడు బీసీల సదస్సు

ప్రజాశక్తి-మాధవధార : మాధవధార ఉడా కాలనీలో అఖిలభారత వెనుకబడిన తరగతుల సమాఖ్య, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యాన ఆదివారం ఉదయం 9 గంటలకు బీసీల సదస్సు నిర్వహిస్తున్నట్లు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పప్పల రామ్మోహన్‌రావు తెలిపారు. మానవహక్కుల సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులకు అధికారంలో, ఉద్యోగాలలో, సంపదలో ఆ స్థాయి భాగస్వామ్యం లభించడం లేదన్నారు. ఓబీసీల మధ్య చిచ్చుపెట్టి విభజించాలన్న కుట్రను బీసీ సమాజం సంఘటితంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన కులాల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సదస్సులో సమగ్రమైన చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఎఐబిసిఎఫ్ జాతీయ అధ్యక్షులు జస్టిస్ వి.ఈశ్వరయ్య, పలువురు జాతీయ నాయకులు హాజరవుతారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 132 వెనుకబడిన కులాలు, జాతుల నాయకులు హాజరవుతున్న ఈ సదస్సును ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎఐబిసిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామ్మోహనరావు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 45వ వార్డు పరిధి నరసింహనగర్‌లో రూ.3.30 కోట్లతో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ కంపా హానుక్ సమక్షంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా చూస్తోందన్నారు. ప్రతి వార్డులోనూ సుమారు రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, శ్రీనివాసరావు, భరణికుమార్, రవి పాల్గొన్నారు.

యుజిడి పనులకు భూమిపూజ

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డు పరిధి దీనదయాల్‌పురం నుంచి పెదగదిలి వరకు సుమారు రెండు కిలో మీటర్ల మేర రూ.1.15 కోట్లుతో చేపట్టే భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ పనులకు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల, కార్పొరేటర్ అక్కరమాని రోహిణితో కలిసి మేయర్ గొలగాని హరి వెంకటకుమారి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలో మౌలిక సదుపాయాల కల్పనే వైసిపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ప్రధాన పైపులైన్‌కు మరో రూ.10 కోట్లతో కనక్టివిటీ లైన్లు ప్రతి వీధికి ఇవ్వనున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో ఆరిలోవను అందమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గిరి ప్రదక్షిణ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రోడ్డు పొడువునా ఆహారం, మంచినీరు, మందులు అందించేందుకు సుమారు 100 స్టాల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొలగాని శ్రీనివాసరావు, పిఐ బాలరాజు, హుస్సేన్, మోహన్ పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి -ఆనందపురం : గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది గర్భిణిలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వర్ రావు ఆదేశించారు. శనివారం ఆయన తర్లువాడ, గొట్టిపల్లి గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. గ్రామంలో అమలవుతున్న కుటుంబ వైద్యుడు విధానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్య సిబ్బంది హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించేలా సమీపంలోని ఆసుపత్రికి తరలించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలను క్రమబద్ధంగా జరపాలన్నారు. గొట్టిపల్లిలో వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎంకు పలు సూచనలు చేశారు. సిబ్బందికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఒ డాక్టర్ రామ్‌రెడ్డి, ఈవో బి.నాగభూషణం, డాక్టర్ షహనాజ్ సాదియా, మానస, స్వర్ణలత పాల్గొన్నారు.





సాహితీ ఫార్మా కంపెనీ ఎదుట సిఐటియు ఆధ్వర్యాన ఆందోళన చేస్తున్న మృతుల కుటుంబ సభ్యులు, పరవాడ ఫార్మాసిటీలో ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు, కార్యకర్తలు

సాహితీ ఫార్మా ప్రమాదంపై నిరసనలు

మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, పరిహారం ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి- రాంబిల్లి

అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని సాహితీ ఫార్మా కంపెనీలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో దుర్మరణం చెందిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతూ ఆ కంపెనీ ఎదుట శనివారం సిఐటియు ఆధ్వర్యాన బాధ్యత కుటుంబాలు ఆందోళన చేపట్టాయి. మృతి చెందిన పైలా సత్తిబాబు, ఉప్పాడ తిరుపతిరావు కుటుంబాలకు న్యాయం చేయాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రి మొక్కుబడిగా మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇస్తున్నట్లు ప్రకటన చేసి చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. గతంలో ఎల్‌జి పాలిమర్స్ కంపెనీలో ప్రమాద సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక కోటి రూపాయలు పరిహారం ప్రకటించి బాధితులకు ఇచ్చారని, ఇక్కడ మాత్రం 25 లక్షల పరిహారం ప్రకటించి తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలిపారు. గాయాలతో ఆసుపత్రిలో ఉన్న కార్మికుల కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పలేదన్నారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం, పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రొంగలి రాము, మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు, జి.దేవుడు నాయుడు, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పరవాడ ఫార్మాసిటీలో ఆందోళన

పరవాడ : అచ్యుతాపురం ఎస్ఇజెడ్ సాహితీ ఫార్మా పరిశ్రమలో శుక్రవారం జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి, యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు ఫార్మసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ ఫార్మసిటీలో శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సాహితీ ఫార్మా పరిశ్రమంలో జరిగిన ప్రమాదం భద్రత ప్రమాణాల డొల్లతనాన్ని బయటపెడుతుందని తెలిపారు. క్షణక్షణం భయాందోళనలో కార్మికులు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అండదండలతో యాజమాన్యాలు భద్రత గాలికి వదిలేస్తున్నాయని విమర్శించారు. మంత్రి అమర్నాథ్ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి చేసే మంత్రులు, ఎమ్మెల్యేలు తరువాత భద్రత గురించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వివి శ్రీనివాసరావు, గుమ్మాల సింహాచలం, ప్రసాద్, బి లోవరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.34 లక్షల పరిహారం

- చర్చల్లో సాహితీ ఫార్మా యాజమాన్యం అంగీకారం

ప్రజాశక్తి- రాంబిల్లి

సాహితీ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.34 లక్షలు చొప్పున నష్టపరిహారం ఇచ్చేందుకు ఆ కంపెనీ యాజమాన్యం అంగీకరించింది. కంపెనీ ఎదుట ఆందోళన నేపథ్యంలో శనివారం సాయంత్రం యాజమాన్యం కార్మిక సంఘాల ప్రతినిధులు, మృతుల కుటుంబ సభ్యులతో చర్చలు జరిపింది. ప్రభుత్వం ప్రకటించిన రూ.25లక్షలతో పాటు మరో రూ.9 లక్షలు కలిపి రూ.34 లక్షలు ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. పిఎఫ్, పెన్షన్ ఇచ్చేందుకు కృషి చేస్తామని, కంపెనీ ప్రారంభమైతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, క్షతగాత్రుల్లో ఎవరైనా మరణిస్తే పై ఒప్పందం అమలు చేస్తామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని యాజమాన్యం ప్రతినిధులు అంగీకరించారు. ఈ చర్చల్లో కంపెనీ ప్రతినిధులు నలుగురు, యలమంచిలి, పరవాడ, అచ్యుతాపురం సిఐలు గఫూర్, శ్రీనివాసరావు, మురళీరావు, రాంబిల్లి, అచ్యుతాపురం ఎస్ఐలు దీనబంధు, సన్యాసిరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఉపాధ్యాక్షులు రొంగలి రాము, నాయకులు రాందాస్, ఎస్ఇజెడ్ కాలనీ ఉపసర్పంచ్ విజయ్, ఎంపిటిసి నర్సింగరావు, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



చర్చల్లో పాల్గొన్న యాజమాన్య, కార్మిక ప్రతినిధులు, పోలీసులు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

అనకాపల్లి : ఫార్మా కంపెనీల ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకరరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సాహితీ ఫార్మా కంపెనీలో భారీ పేలుడులో ఇద్దరు కార్మికులు మరణించారని, మరో నలుగురు కేజీహెచ్లో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి ఫార్మా యాజమాన్యాల నిర్లక్ష్యమే కారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా కంపెనీలకు నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇస్తున్నారని, దీనివలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పైపులైను లీకేజీ వలన ఈ ఘోర ప్రమాదం జరిగిందని, జిఐ పైపు వేయాల్సిన దగ్గర పీవీసీ పైపులు వేసి ప్రమాదాల కారణం అవుతున్నారని తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఫ్యాక్టరీల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని, నిబంధనలు పాటించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు డి. శ్రీనివాసరావు, పాంగి చలపతి పాల్గొన్నారు.

ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే

విశాఖ కలెక్టరేట్ : సాహితీ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ అన్నారు. మృతుల కుటుంబానికి రూ.కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. శనివారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బి.జగన్ పాల్గొన్నారు.

ఐఎఫ్‌టియు ఆధ్వర్యాన నిరసన

విశాఖ కలెక్టరేట్ : ఉమ్మడి విశాఖ జిల్లాలో పారిశ్రామిక ప్రమాదాలకు యాజమాన్యాలు, ప్రభుత్వ తప్పిదాలే కారణమని ఐఎఫ్‌టియు జాతీయ కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. సాహితీ ఫార్మాలో జరిగిన ప్రమాదాన్ని ఖండిస్తూ శనివారం సాయంత్రం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆ సంఘం ఆధ్వర్యాన నిరసన తెలిపారు. కార్యక్రమంలో పిఒడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె.నిర్మల, కె.మల్లయ్య, పి.లక్ష్మి పాల్గొన్నారు.



జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఐఎఫ్‌టియు ప్రతినిధులు

రూ.కోటి పరిహారం ఇవ్వాలి : ఎఐటియుసి

అనకాపల్లి : సాహితీ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికులకు కోటి రూపాయలు ఇవ్వాలని ఎఐటియుసి జిల్లా నాయకులు రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలందించాలని కోరారు. పరిశ్రమలల్లో నిర్వహిస్తున్న సేఫ్టీ ఆడిటింగ్ రిపోర్టర్‌ను బహిర్గతం చేయాలన్నారు.

ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యాల నిర్లక్ష్యమే : ఎఐఎఫ్‌టియు

అనకాపల్లి : సాహితీ ఫార్మా పరిశ్రమలో జరిగిన ప్రమాదానికి ప్రభుత్వం, కంపెనీల యాజమాన్యం నిర్లక్ష్యం కారణమని ఎఐఎఫ్‌టియు నాయకులు ఒక ప్రకటనలో ఆరోపించారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

మంత్రి అసమర్థత వల్లే ప్రమాదాలు : టిడిపి

అనకాపల్లి : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అసమర్థత వల్లే సెజ్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. పరిశ్రమల యాజమాన్యంతో మంత్రి అమర్నాథ్ కుమ్మక్కై నెలవారి లంచాలు తీసుకొని భద్రతా చర్యలు గాలికి వదిలేశారని మండిపడ్డారు. సాహితీ ఫార్మా ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షలు, యాజమాన్యం రూ.50 లక్షలు వెరసి కోటి రూపాయలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

న్యాయ విచారణ జరిపించాలి : సిపిఎం

అనకాపల్లి : పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలపై ప్రభుత్వ యంత్రాంగంతో విచారణ నిర్వహించడం వలన వాస్తవాలు వెలుగు చూడడంలేదని, అందువల్ల సాహితీ ఫార్మాలో జరిగిన ప్రమాదంపై న్యాయ విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రమాదంపై సిటింగ్ జడ్జితో నిర్ధిష్ట కాలపరిమితిలో విచారణ పూర్తిచేయించి నివేదికను బహిర్గతం చేయాలని కోరారు. ప్రమాదానికి కారణమైన కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో పరవాడ, అచ్యుతాపురం సెజ్‌ల్లో జరిగిన ప్రమాదాలపై అధికార యంత్రాంగంతో వేసిన కమిటీలు విచారణ ఇచ్చిన నివేదికలు రహస్యంగా వుంచి యాజమాన్యాలను రక్షించే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఇప్పుడు కూడా సాహితీ ఫార్మా ప్రమాదంపై జెసి నాయకత్వంలో కమిటీ వేశారని, ఈ కమిటీపై కూడా కార్మికవర్గంలో అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయని తెలిపారు.

నక్కపల్లి : సాహితీ ఫార్మాలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన, గాయపడిన వారికి న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

పిఎసిఎస్‌ల ప్రైవేటీకరణను నిరసిస్తూ

రేపు కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2050 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్)లను ప్రైవేటీకరణ చేయాడాన్ని నిరసిస్తూ రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు ఈ నెల 3న సిఐటియు ఆధ్వర్యంలో అనకాపల్లి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.నాగభూషణం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సహకార సంఘాల్లో పనిచేస్తున్న 7500 మంది ఉద్యోగుల దీర్ఘ కాలంగా అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం పరిష్కంచడం లేదని పేర్కొన్నారు. కొత్త వేతన సవరణ, జిఓ 36 జీతాల అమలు, సిబ్బంది జీతాల డ్యూ పద్దులు రద్దు, సంఘాలకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ చట్ట సవరణల సమస్యలు, ఇలా ఎన్నో రకాల సమస్యలు సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన సహకార వ్యవస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై ఎన్నో సార్లు ప్రభుత్వానికి విన్నవించినా స్పందన లేదన్నారు. వ్యవస్థ మనుగడ, ఉద్యోగుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ నెల 3న అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు, 17న రాష్ట్ర వ్యాప్తంగా చలో విజయవాడ కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని, ఉద్యోగులు వీట్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

కె.కోటపాడు : ఈనెల 22 వరకు జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఎంపీడీవో కె శచిదేవి తెలిపారు. మండలంలోని 22 గ్రామ సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామ వాలంటీర్లు గహసారథులు ఇంటింటి సర్వే నిర్వహించారని , అవసరమైన వారికి 11 రకాల ధ్రువపత్రాలను ఉచితంగా అందజేస్తారని తెలిపారు.

ఎంవిఆర్ ఉచిత తీర్థయాత్ర

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత నిత్య తీర్థ యాత్రలు జోరుగా కొనసాగుతున్నాయి. స్థానిక నర్సింగరావుపేట ఎంవిఆర్ కార్యాలయం నుండి శనివారం యాత్రకు బయలు దేరిన బస్సును ముత్యాల వెంకటేశ్వరరావు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. బుచ్చయ్యపేట మండలం బంగారమెట్ట గ్రామం ప్రజలను సింహాచలం, అన్నవరం, కనకమహాలక్ష్మి ఆలయాల దర్శనాలకు తీసుకెళ్లారు. ఈ యాత్రలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రికి అల్పాహారం కల్పించామని, ఎక్కడికక్కడ తాగునీటి సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎంవిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



తీర్థయాత్ర బస్సును ప్రారంభిస్తున్న ముత్యాల వెంకటేశ్వరరావు

పోలవరం పోరుకేకకు విరాళాల సేకరణ



మాట్లాడుతున్న సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు

వాడ్రాపల్లిలో గ్రామసభ


ప్రజాశక్తి-మునగపాక రూరల్ : మండలంలోని వాడ్రాపల్లి గ్రామ సచివాలయంలో శనివారం సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. గ్రామ అభివృద్ధి, ఎనర్జీ ఎస్ పనితీరు, శానిటేషన్, జగనన్న హౌసింగ్ పట్టాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండాలన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు జగనన్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు పెతకం శెట్టి రామ జోగి నాయుడు, మల్ల జోగారావు, సచివాలయ కార్యదర్శి శ్రీదేవి, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

హెరిటేజ్ పాల సేకరణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో హెరిటేజ్ డెయిరీ పాల సేకరణ కేంద్రాన్ని ఆ సంస్థ రీజినల్ మేనేజర్ పి.నాగ అప్పారావు శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ ద్వారా రైతులకు పశువులకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. తమ డెయిరీ ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. డెయిరీ మేనేజర్ కె.శేషు మాట్లాడుతూ పాడి రైతులకు పశువులకు బీమా సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు రాపేటి గౌతమ్ సాయి, వై.రమణ, ఎం.కృష్ణ, వెంకట వీరస్వామి, వరలక్ష్మి, చిన్నమ్మలు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో తనిఖీలు


ప్రజాశక్తి- వడ్డాది : బుచ్చియ్య పేట మండలం వడ్డాది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ హేమంత్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లేబరేటరీలో జరుగుతున్న పరీక్షలు, ఫార్మసీలో ఔషధ నిల్వలను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును వైద్యాధికారులతో సమీక్షించారు. ఆన్లైన్లో పొందుపరచవలసిన నివేదికలను జాప్యం లేకుండా చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు డాక్టర్ శకుంతల, డాక్టర్. ఆర్ మౌనికలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి అభివృద్ధి నిధులను ఖర్చులను అడిగి తెలుసుకున్నారు.



పిహెచ్‌సిలో రికార్డులు పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఒ

మాసవరపు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పరవాడ : మండల పరిషత్ మాజీ అధ్యక్షులు మాసవరపు అప్పల నాయుడు జన్మదిన వేడుకలు మండలంలోని చీపురుపల్లి గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అప్పలనాయుడుకి జెడ్పీటీసీ మాజీ సభ్యులు పైలా జగన్నాధరావు, టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా పూలమాల, పుష్ప గుచ్ఛం, శాలువా వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూండ్రపు శ్రీరామ్మూర్తి, సారిపల్లి జోగి నాయుడు, సురాడ బంగార్రాజు, కూండ్రపు అక్కాయమ్మ, సర్పంచ్ శివలంక లక్ష్మి, కూండ్రపు శ్రీనివాస్, పైలా రామచంద్ర రావు, వియ్యపు అప్పలనాయుడు, జాజుల చిన్నారావు, గణపర్తి అప్పలరాజు, పాల్గొన్నారు.



అప్పలనాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి- రాంబిల్లి

పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా మండలంలోని వెదకలవలాపల్లి, వెల్చూరు, రాంబిల్లి గ్రామాల్లో సిపిఎం నాయకులు శనివారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జి.దేముడునాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కోసం తమ భూములను, ఇళ్లను, గ్రామాలను త్యాగం చేసిన నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని మండిపడ్డారు. గత ఏడాది గోదావరి వరదల సమయంలో వందలాది గ్రామాలు మునిగిపోయి వేలాది మంది ప్రజలు కొండలు, చెట్లు ఎక్కి తమ ప్రాణాలు కాపాడుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎన్నారాయణరావు, వై.రాము, సిహెచ్ నూకన్న తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : పోలవరం నిర్వాసితుల పోరుకేక మహా పాదయాత్రకు విరివిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం నాయకులు మొల్లేటి గౌరీశ్వరరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో విరాళాలు సేకరణ చేశారు. భవన నిర్మాణ కార్మికుల వద్ద విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి గొంతిన అప్పారావు(చంటి), భవన నిర్మాణ సంఘ అధ్యక్షుడు పూడి అప్పల నాయుడు, గోపి సత్యం పాల్గొన్నారు.

తగరపువలస : పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన పోరుకేక మహాపాద యాత్ర నిర్వహణకు విరివిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలనిపార్టీ జోన్ కార్యదర్శి రవ్వ నరసింగరావు, నాయకులు ఎస్.అప్పలనాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉన్న పలు ప్రాంతాల్లో శనివారం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్రి రాము, సోమి వెంకట్, ఎన్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



తగరపువలసలో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

గాజువాక : గాజువాక సిఐటియు నాయకులు పోలవరం పోరు కేక పాదయాత్రకు సంఘీభావ నిధులు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎ.లోకేష్, నగర కమిటీ సభ్యులు ఎం.రాంబాబు, జోన్ సహాయ కార్యదర్శి తాతారావు పాల్గొన్నారు.

308 కేజీల గంజాయి స్వాధీనం

- ఒకరు అరెస్టు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట, వడ్డాది

ఏజెన్సీ ప్రాంతం నుండి అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్న 308 కేజీల గంజాయిని మండలంలోని విజయరామరాజుపేట బుచ్చయ్యపేట పోలీసులు శనివారం ఉదయం పట్టుకున్నారు. ఒక నిందితుడిని అరెస్టు చేశారు. బుచ్చయ్యపేట ఎస్ఐ కుమారస్వామి కథనం ప్రకారం... ఏజెన్సీ ప్రాంతం నుండి అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు ముందస్తుగా అందిన సమాచారం పోలీసులు విజయరామరాజుపేట వద్ద శనివారం ఉదయం వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో ఎపి 39టిడి 5859 నెంబరు గల వ్యాన్ ఖాళీ కేట్లను తీసుకొని వస్తుండగా, దానిని తనిఖీ చేశారు. వ్యాన్ బాడీ అనుమానాస్పదంగా కనిపించింది. దీంతో వ్యాన్ బాడీని తనిఖీ చేయగా, ప్రత్యేకంగా 7 అరలు అమర్చి ఒక్కొక్క అరలో 4 కేజీల చొప్పున ఉన్న 11 ప్యాకెట్లు మొత్తం 4 అరల్లో 77 ప్యాకెట్లు వెరసి 308 కేజీల గంజాయిని గుర్తించారు. 308 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, వ్యాన్ సీజ్ చేశారు. వ్యాన్ డ్రైవర్ అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు మండలం, జోలాపుట్ గ్రామానికి చెందిన వంతల భగవాన్‌ను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. బుచ్చయ్యపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల మధ్య బల్లా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి : సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా నాగభూషణం తన పుట్టిన రోజు వేడుకలను శనివారం స్థానిక గొల్లవీధి జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ముందుగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు, పక్కన ఉన్న అంగన్వాడీ బాల, బాలికలకు స్వీట్లు, పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు వినకోట నీలేశ్ గుప్తా, సభ్యులు రొబ్బి మల్లేశ్వరరావు, పట్నాల కృష్ణ మోహన్, పాఠశాల హెచ్ఎం కె.సింహేశ్వరి, ఉపాధ్యాయులు కె.వరలక్ష్మి, సిబ్బంది ఎ.పార్వతి, టి.కోమలి, పాల్గొన్నారు.

ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు రుణాలు మంజూరు

ప్రజాశక్తి -పరవాడ : ఉద్యాన శాఖ వారు ప్రధానమంత్రి ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణాలకు సంబంధించి కరపత్రాలను పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ శనివారం ఆవిష్కరించారు. ఈ పథకంలో భాగంగా అన్ని రకాల ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు లబ్ధిదారులు కేవలం 10 శాతం పెట్టుబడితో ముందుకొస్తే పరిశ్రమ నిర్మాణం చేయడానికి మిగతా 90 శాతం బ్యాంకు రుణం సదుపాయం కల్పిస్తారని తెలిపారు. ఈ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్ ఆహార శుద్ధి పరిశ్రమల సంస్థ వారు ఉద్యాన శాఖ ద్వారా 35 శాతం రాయితీకి కూడా నేరుగా బ్యాంకు రుణానికి జమ చేస్తారని అనకాపల్లి ఉద్యాన శాఖ అధికారి ఎ లావణ్య వారు తెలిపారు. వివరాల కోసం సిహెచ్ స్వామి నాయుడు ఫోన్ నెంబర్ 9515146369 సంప్రదించాలని తెలిపారు

బొడ్డేడకు ఘన స్వాగతం పలకాలి

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన బొడ్డేడ ప్రసాదుకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు పిలుపునిచ్చారు. స్థానిక వైసిపి మండల పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2న అనకాపల్లి రైల్వే స్టేషన్‌కు విచ్చేయుచున్న ప్రసాదుకు రైల్వే స్టేషన్ నుండి గ్రామంలో గల వైయస్సార్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ ద్వారా స్వాగతం జరుగుతుందని తెలిపారు. సర్పంచులు దిమ్మల అప్పారావు, కాండ్రేగుల నూకరాజు, బీశెట్టి గంగ అప్పలనాయుడు, టెక్కలి కొండలరావు, సెరగడం జగన్నాధ రావు, మద్దాల వీరు నాయుడు, బొడ్డేడ బుజ్జి, ఆడారి కాశిబాబు పాల్గొన్నారు.

రైతులకు 9 గంటల విద్యుత్ సరఫరా చేయాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : రైతులకు 9 గంటలు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు తుమ్మపాల గ్రామ మాజీ సర్పంచ్ కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి), రైతులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ తుమ్మపాల పంచాయతీ పరిధిలో వ్యవసాయానికి విద్యుత్‌ను సంబంధిత అధికారులు రోజుకి ఒక గంట సేపు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. దీనివల్ల పొలాల్లో పంటలకు కాదుకదా పశువులకు దాణా పెట్టేందుకు కూడా నీరు కరువుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ విద్యుత్తు నిరంతర సరఫరాకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

భవన నిర్మాణ కార్మికుల నిరసన

ప్రజాశక్తి- సబ్బవరం : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దుర్గమాంబ భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యాన కార్మికులు నిరసన తెలిపారు. మండలంలోని ఆరువాడ జంక్షన్ రోడ్డు లో సంఘ అధ్యక్షుడు పూడి అప్పల నాయుడు ఆధ్వర్యంలో సంఘం సమావేశం శనివారం జరిగింది. ఇందులో పాల్గొన్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి గొంతిన అప్పారావు(చంటి) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన కార్మికులకు1996 చట్టం ప్రకారం భద్రత ఇన్సూరెన్స్, బిఓసి ద్వారా చెల్లించాల్సిన క్లెయిమ్‌లు నిలుపుదల చేసిందని తెలిపారు. కార్మికుల సొమ్ము దారి మళ్లించి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కోసం వాడుకొని 30 లక్షల మందికి అన్యాయం చేసిందని ఆరోపించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నేతలు గోపి సత్యం, గొంప ముత్యాల నాయుడు, తోపుడు బళ్ళ సంఘ అధ్యక్షులు మొల్లేటి గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం


ప్రజాశక్తి-అనకాపల్లి : మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 3న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్యాంపు నిర్వాహకులు భీశెట్టి కృష్ణ అప్పారావు, సిలపరశెట్టి బాబి తెలిపారు. స్థానిక వివి.రమణ రైతు భారతి ఎసి కళ్యాణ మండపంలో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విశాఖ ఓమిని ఆర్కే హాస్పటల్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన సీనియర్ డాక్టర్లచే అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. జనరల్ వైద్య నిపుణులు, ప్రసూతి వైద్యులు, బిపి, ఇసిజి, అవసరమైన రక్త పరీక్షలు, ప్రత్యేక కీళ్ల వైద్యులచే పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అనకాపల్లిలో ప్రఖ్యాతి గాంచిన ఎముకలు, కీళ్ళు, నరాల వైద్య నిపుణులు డాక్టర్ ఆళ్ళ వసంతకుమార్ ప్రత్యేక పరీక్షలు, శంకర్ ఫౌండేషన్ (వైజాగ్), శ్రీసాయిరాజా (అనకాపల్లి) కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటరైజ్ కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఆరోగ్య సమస్యలు వున్నవారు వినియోగించుకోవాలని కోరారు.

అంతర్జాతీయ సహకార దినోత్సవం

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని నాగులపల్లి పిఎసిఎస్‌లో శనివారం 101వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వీటిని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ మల్ల ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సహకార స్ఫూర్తితో సహకార సంఘాలు ఎంతో అభివృద్ధి చెంది సభ్యులకు అన్ని విధాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఐవి రమణమూర్తి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల ద్వారా బహుళర్థ సేవలు అందించి, కామన్ సర్వీస్ సెంటర్లుగా మార్పు చేయనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కౌలు రైతు గ్రూపులకు రూ.2 లక్షలు రుణబట్వాడా, 86 మందికి రైతులకు రూ.28 లక్షలు రుణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు నరాలశెట్టి బాబురావు, కోయిలాడ ఎర్రయ్య నాయుడు, సంఘ సీఈవో మల్ల సోమచంద్రనాయుడు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా రమణారావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని అచ్చేర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నైనంశెట్టి రమణారావు పుట్టినరోజు రోజు వేడుకలు తాళ్లపాలెం టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి రమణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కాయల మురళీధర్, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి, ఉల్లింగల రమేష్, మాజీ సర్పంచ్‌లు కర్రి దుర్గునాయుడు, పచ్చికోర విజయ్, కూండ్రపు అక్కునాయుడు, ద్వారపురెడ్డి సత్తిబాబు, కరణం గోవింద, దుద్దేటి శ్రీను, సారిపల్లి నానిబాబు, అనాల తాతయ్య నాయుడు, అల్లు సాయి, యర్రంశెట్టి రవి, నిమ్మదల సూరప్పలరాజు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



రమణారావుకు కేక్ తినిపిస్తున్న టిడిపి నాయకులు

జగనన్న సురక్షతో ప్రజలకు లబ్ధి

-పలు చోట్ల శిబిరాలు ప్రారంభం



టి.అర్జాపురంలో ధ్రువపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

జగనన్న సురక్షలో భాగంగా అర్హులకు వివిధ ధ్రువపత్రాలు అందజేసేందుకు ఏర్పాటు చేసిన క్యాంపులు శనివారం విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ప్రారంభం అయ్యాయి. 11 రకాల ధ్రువపత్రాలు అందజేస్తామని పలువురు నాయకులు, అధికారులు తెలిపారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

విశాఖ కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ: ప్రజలకు శీఘ్రగతిన ప్రభుత్వ సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున పేర్కొన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరిత గతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగనన్న సురక్ష ప్రారంభించారన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.16 వార్డు కళాభారతి సచివాలయం, 41వ వార్డు జ్ఞానాపురం సచివాలయంలలో ఏర్పాటు చేసిన క్యాంపులో జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, విశాఖపట్నం జిల్లాలో 607 సచివాలయాలకు గాను 25 టీములతో 168 క్యాంపులు అన్ని సచివాలయాల పరిధిలోను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 16వ వార్డులో 238, 41వ వార్డులో సుమారు 400 మంది దరఖాస్తుదారులు వివిధ రకాల సేవలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. 11 రకాల సేవలకు సర్వీస్ ఛార్జ్ లేకుండా ఉచితంగా సేవలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, విఎంఆర్డిఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ పాల్గొన్నారు.

పెందుర్తి : మండలంలోని ఎస్ఆర్.పురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు మధుపాడ నాగమణిఅంజి మాట్లాడుతూ, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కుల, నివాస, జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, మ్యూటేషన్, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు, ఆధార్‌తో పాన్ నెంబర్ లింకింగ్, కౌలు రైతు కార్డు, హౌస్ హోల్డ్ స్విట్టింగ్, రైస్ కార్డ్ అప్లికేషన్ తదితర 11 రకాల సేవలు ఉచితంగా ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి తహశీల్దార్, ఎంపిడిఒ, పలువురు మండల స్థాయి అధికారులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 14వ వార్డు పరిధి సీతమ్మధారలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం సమీపంలోని సచివాలయం వద్ద జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, తహశీల్దార్ ఆనంద్‌కుమార్, ఎపిడి దుర్గాప్రసాద్, ఎయి రహీం, వైసిపి నాయకులు కిరణ్ రాజు, నీలి రవి, జెసిఎస్ మండల కన్వీనర్ మురళీకృష్ణ, కృష్ణారెడ్డి, చొక్కాకుల రామకృష్ణ, బల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం గ్రామ సర్పంచ్ చందక లక్ష్మి అధ్వర్యాన గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముత్తంశెట్టి మహేష్, డిప్యూటీ కలెక్టర్ పద్మ, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపిపి మజ్జి శారదాప్రియాంక, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, చందక సూరిబాబు, సచివాలయ కన్వీనర్ షిణగం రామారావు, వైస్ సర్పంచ్ రమణమ్మ, చందక శంకర్ పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల-1, కోడూరు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తుమ్మపాల సచివాలయ పరిధిలో 286 అర్జీలను స్వీకరించగా, వాటిలో 70 శాతానికి పైగా అర్జీలను పరిష్కరించబోతున్నామని తెలిపారు. అనకాపల్లి ఎంపీ బీశెట్టి సత్యవతమ్మ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దిలీప్ కుమార్ మాట్లాడారు. ఎంపీపీ గొర్లె సూరిబాబు, జెడ్పి వైస్ చైర్‌పర్సన్ బీశెట్టి వరాహ సత్యవతి, ఆర్డీవో చిన్ని కృష్ణ, తహశీల్దార్ గంగాధర్, సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, కోడూరు సర్పంచ్ సేనాపతి లక్ష్మి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కశింకోట:మండలంలోని ఇ.చౌడువాడ (కన్నూరుపాలెం) జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, ఎమ్‌పిపి కలగా లక్ష్మి ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి రోజారాణి, ఎంపిడిఓ రవికుమార్, సర్పంచ్‌లు కలగా గున్నయ నాయుడు, శిరపరపు శివ, మలసాల కిషోర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరవాడ : మండల కేంద్రం పరవాడలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రారంభించారు. ఆయన చేతుల మీదుగా ప్రజలకు ధ్రువీకరణ పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, పరవాడ మండల వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, వైసిపి నాయకులు పైల శ్రీనివాసరావు, చుక్క రాము నాయుడు, కోన రామారావు, వెన్నెల సన్యాసిరావు, మండల ప్రత్యేకాధికారి వీరన్నాయుడు, ఎంపీడీవో హేమ సుందరరావు, తహసీల్దార్ కనకరావు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని అమృతపురం, తవ్వవానిపాలెం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని మాట్లాడారు. ధ్రువీకరణ పత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి బోకం సూర్యకుమారి రామునాయుడు, సబ్బవరపు ముత్యాలనాయుడు, కోటాన రాము, తహసీల్దార్ బి.సత్యనారాయణ, ఎండిఒబి రమేష్ నాయుడు, సర్పంచ్‌లు బి లక్ష్మీ రామారావు, బోకం స్వామినాయుడు, ఎంపీటీసీలు సింగంపల్లి శ్రీనివాసరావు, బోకం బాలకృష్ణ, బోకం కాసుబాబు పాల్గొన్నారు.

నక్కపల్లి:ప్రజలకు మరింతగా సేవలు అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం రూపొందించారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని వేంపాడు, కాగిత గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి త్రినాథ్ రావు, తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో సీతారామరాజు, సర్పంచ్‌లు నూకరత్నం, రాజేష్, ఎంపీపీ రత్నం, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, ఈశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు చంద్రరావు, వైసీపీ నాయకులు పాపారావు మణి రాజు, నరసింహమూర్తి, బొల్లం బాబ్జి, డీటీ నీరజ పాల్గొన్నారు.

కొత్తకోట:ఒక్క రోజే 952 మందికి ధృవ పత్రాలు అందజేయడం హర్ష నీయమని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. రావికమతం మండలం టి.అర్జాపురం, పి.పొన్నవోలు గ్రామాలలో శనివారం జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించారు. టి.అర్జాపురంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్న సంకల్పమే సిఎం జగన్ ధ్యేయమన్నారు. ఎంపిపి పైల రాజు, డిసిఎంఎస్ డైరెక్టర్ జి.సత్యదేవ్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాదరావు, వైస్ ఎంపిపి భవాని ప్రసాద్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి, ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు పూడి దేవ, పి.పొన్నవోలు సర్పంచ్ రాజారావు, మండల స్పెషలాఫీసర్ రవికిరణ్, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపిడివో వెంకన్నబాబు పాల్గొన్నారు.

గొలుగొండ:ప్రతీ ఇంటికి నూరుశాతం సంక్షేమ పథకాలు అందాయని నర్సీటన్నం మార్కెట్ యార్డు చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి తెలిపారు. మండలంలో నాగాపురం, ఏటిగైరరంపేట గ్రామంలో జగనన్న సురక్ష పథకంలో భాగంగా సర్టిఫికెట్లు మంజూరు చేశారు. ఎంపీడీవో డేవిడ్ రాజు, తహసీల్దార్ ఆనందరావు, ఎంపీడీవో డేవిడ్‌రాజు, మండల వైసిపి . అధ్యక్షులు లెక్కల సత్యన్నారాయణ,. నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురాం, జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షురాలు లోచల సుజాత పాల్గొన్నారు.

తాగునీటికి ప్రభుత్వం ప్రాధాన్యత

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు




సమస్యలు తెలుసుకుంటున్న బూడి

ప్రజాశక్తి-మాడుగుల:ప్రతి గ్రామానికి రక్షిత మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఎం.కృష్ణాపురం, విజే.పురం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న బూడి మాట్లాడుతూ, తాగు నీటి సమస్య లేకుండా ఇంటింటికీ మంచి నీటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలిపారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ అప్పారావు,. ఎంపిపి పెదబాబు, వైస్ ఎంపిపి లు రాజారామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

కోటవురట్ల:అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడంలో అధికారులు అప్రమ త్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు సూచించారు. శనివారం రాజుపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గ్రామంలో కాలనీ ఇల్లు, పింఛన్లు మంజూరుకు ఎమ్మెల్యే వద్ద మొర పెట్టుకున్నారు. గ్రామంలో ప్రధాన రహదారి అధ్వానంగా ఉన్న విషయం ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం చౌడువాడ గ్రామంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు, మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ, తహసిల్దార్ జానకమ్మ పర్యటించి జగనన్న సురక్షలో భాగంగా ధృవపత్రాలు అందజేశారు, కోటవురట్ల సచివాలయంలో అర్హులైన లబ్ధిదారులకు ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, సర్పంచ్ అనిల్ కుమార్, స్థానిక ఎంపీటీసీ పి.సూర్యారావు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, పలు శాఖల అధికారులు, పలువురు సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాలను ఇస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

రహదారి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మాడుగుల: ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదేశాల మేరకు ఎం.కోడూరు లో శనివారం వివిధ రహదారి పనులను సర్పంచ్ గొల్లివిల్లి సంజీవరావు ఆధ్వర్యంలో శ్మశాన వాటిక, కళ్యాణమండపం, ఆర్‌బికె రహదారులను ప్రారంభించారు. రూ.5 లక్షలతో ఆర్‌బికే రహదారి, రూ.20 లక్షలతో శ్మశాన వాటిక రహదారి పనులకు నిధులు ప్రభుత్వం మంజూరు చేయయడంతో ఇందుకు సబంధించి పనులు ప్రారంభం అయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయితే వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు తొలగి పోతాయి. ఈ కార్యక్రమంలో పిఏసీ ఎస్ అధ్యక్షులు గోళ్లవిల్లి రాజేష్, మాజీ అధ్యక్షులు పడాల అప్పల నాయుడు పాల్గొన్నారు.



విత్తనాలను అందజేస్తున్న వ్యవసాయ సహాయకులు

వరి విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని ఉపమాక గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద శనివారం వ్యవసాయ సహాయకులు కంబాల రాజు రైతులకు వరి విత్తనాలను అందజేశారు. రైతుల ఆధార్, భూమి వివరాలు నమోదు చేసుకుని విత్తనాలను సరఫరా చేస్తున్నారు.




కేకు కట్ చేస్తున్న వెంకటేష్

టిడిపి నేత వెంకటేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నక్కపల్లి:తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ జన్మదిన వేడుకలు నక్కపల్లిలో ఆయన స్వగృహంలో శనివారం పార్టీ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల సమక్షంలో వెంకటేష్ కేక్ కట్ చేసి అందజేశారు. స్థానిక 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టె పంపిణీ చేశారు.

ఎఎల్ పురంలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో మేజర్ పంచాయతీ ఏఎల్‌పురంలో గ్రామంలో శనివారం పారుశుధ్య పనులు ప్రారంభించారు. సర్పంచ్ లోచల సుజాత, కార్యదర్శి శ్రీనుల ఆద్వర్యంలో పేరుకు పోయిన చెత్తా చెదారంతో పాటు కాలువుల్లో పేరుకు పోయిన మురుగునీటిని శుభ్రపరిచారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఈ పనులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని కోరారు.



పొక్లయినర్‌తో చేపడుతున్న పనులు

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ- వేమగిరిలో నిరసన

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:ఉపాది కూలి బకాయిలు చెలించాలని మండలంలోని వేమగిరి గ్రామంలో ఉపాధి కూలీలు నిరసన చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి కూలీలకు ఆరు వారాలుగా బకాయిలు చెల్లించ క పోవడంతో కూలీలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. క్షేత్రస్థాయిలో మేట్లకు స్మార్ట్ ఫోన్లు, పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలకు తట్ట, గునపాం, పారకు డబ్బులు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. ఫే స్లిప్పులు, మెడికల్ కిట్టులు, టెంట్లు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసారు. ఏ పనులు దొరకని వ్యవసాయ కూలీలు మొదలుకొని డిగ్రీ చదువుకున్న యువతీ యువకుల వరకు ఉపాధి పనులకు వెళుతున్నారని తెలిపారు. ఉపాధి చట్టం పేదలకు వరంలాంటిదని, ఇటువంటి దీనికి మరింతగా నిధులు పెంచి అమలు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని ఎత్తివేసి కూలీలు పొట్ట కొట్టాలని చూస్తుందన్నారు. పెట్టుబడిదార్లకు లక్షల కోట్లు నబ్సిడీగా ఇస్తున్న ప్రభుత్వం పేదలకు నిధులు తగ్గిస్తుందని తెలిపారు. ఒకే సారి చట్టాన్ని రద్దు చేస్తే కూలీలు తిరగ బడతారనే భయంతో ఈ పథకంలో అనేక షరతులు పెట్టి, ఒక పూటకు బదులు రెండు పూటలు పని చేయాలని ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. సమ్మర్ అలవన్స్ రద్దు చేశారని, పార, తట్టు, గడ్డపారలకు ఇచ్చే డబ్బులు నిలిపి చేశారని, ఆన్లైన్ మస్టర్లు పెట్టి కూలీలను ఇబ్బంది 'పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి నిధులను సిమెంట్ రోడ్లు,, సచివాలయాల భవనాలకు, మెటీరియల్ చార్జీల పెరు చెప్పి రాష్ట్ర ప్రభుత్వ వాడుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిదుల్లో ఎలవెన్సులు కలిపి ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వాటిలో నిదులను వాడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండలో పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూలీలు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు, కూలీలు



రోడ్డుపై నిలిచిన వాహనాలు

కొత్తకోటలో ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి- కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోటలో ట్రాఫిక్ సమస్య తరచూ తలెత్తుతోంది. తరచూ ట్రాఫిక్ నిలిచి పోవడంతో వాహన దారులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నా రు. ఎదురు ఎదురుగా వచ్చే వాహనాలకు రాకపోకలు సాగించేందుకు వీలు కాక ట్రాఫిక్ వలయంగా మారుతోంది. స్థానిక పోలీసులు ట్రాఫిక్ నివారణకు చర్యలు చేపట్టక పోవడంతో సమస్య మరింత జఠిలమవుతోంది. గతంలో స్థానిక పోలీసులు ట్రాఫిక్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం తో పాటు సిసి కెమెరాలు అమర్చడం తో ట్రాఫిక్ నియంత్రణ కొంత అదుపులో ఉండేది. ప్రస్తుతం సిసి కెమెరాలు పని చేయక పోవడంతో పాటు పోలీసులు పట్టించుకోలేదని పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా స్థానిక పోలీసులు చొరవ చూపి ట్రాఫిక్ నివారణకు చర్యలు చేపట్టాలని వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.

తానా ఉత్తమ గేయకర్తగా రాంభట్ల నృసింహ శర్మ

ప్రజాశక్తి-కలెక్టరేట్:తానా విశ్వసాహిత్య వేదిక ఇటీవల నిర్వహించిన సిరివెన్నెల సీతారామశాస్త్రి స్మారక గేయ కావ్యాల పోటీలో విశాఖకు చెందిన శ్రీరాంభట్ల నృసింహ శర్మ రచన "యువావతరణం"ఉత్తమ గేయకావ్య స్థానాన్ని కైవసం చేసుకొంది. ఉషాతుషారాలు కవితా సంపుటి, విరిజల్లు పాటల సంపుటితో పాటు దాదాపు నలభైకి పైగా గ్రంథాలు వెవరించిన రాంభట్ల ఉత్తమ గేయ రచయితగా కన్యాశుల్కం టెలిఫిలిం శీర్షక గీతంతో నంది పురస్కారం ఇంతకు క్రితం అందుకున్నారు. ప్రపంచ తెలుగు భాషా దినోత్సవ గేయ పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయ ఉత్తమ వచన రచనా పురస్కారంతో పాటు, కొప్పరపు కవుల కళాపీఠం "భారతీభూషణ "బిరుదు సత్కారం వరించాయి. విశాఖ పట్టణం ఆకాశవాణిలో సీనియర్ గ్రేడ్ అనౌన్సర్ అయిన రాంభట్ల ఆకాశవాణి వార్షిక పోటీలలో ఉత్తమ గేయ రచయితగా ఇప్పటికి మూడు సార్లు "జాతీయ స్థాయి ప్రథమ స్థాన"బహుమతులు పొందారు. తిరుమల తిరుపతి శ్రీవారి బ్రహ్మోత్సవ వ్యాఖ్యాత గా రాంభట్ల దశాబ్ది కాలానికి పైగా సేవలందిస్తున్నారు. రాంభట్ల నసింహశర్మ గేయ కావ్యాన్ని ఈ బుక్"గా త్వరలో అందిస్తున్నట్లుగా తానా నిర్వాహకులు తెలిపారు.

ఉత్సాహంగా టిడిపి బస్సు యాత్ర

ప్రజాశక్తి -యంత్రాంగం

భీమునిపట్నం : రాజమహేంద్రవరం మహానాడులో టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన తొలి మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు "భవిష్యత్‌కు గ్యారెంటీ" పేరుతో చేపట్టిన బస్సు యాత్ర శనివారం భీమిలి నియోజక వర్గంలో సాగింది. జివిఎంసి నాలుగో వార్డు పరిధి బీచ్ రోడ్డు మంగమారిపేట నుంచి 3వ వార్డు బోయి వీధి, చిన్న బజారు, బ్యాంక్ కాలనీ మీదుగా చిల్లపేటచెరువు, బొగ్గు రోడ్డు మీదుగా చిట్టివలస జ్యూట్ మిల్లు, తగరపువలస పాత అన్నా క్యాంటీన్, జంక్షన్‌కు చేరుకుంది. జ్యూట్ మిల్లు, అన్నా క్యాంటీన్ వద్ద నుంచే పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. చిట్టి వలస జ్యూట్ మిల్లును స్థానిక ఎమ్మెల్యే ఎందుకు తిప్పలేక పోయారో చెప్పాలని, ఎన్నికల నాటి హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాశర్ల ప్రసాద్, గంటా నూకరాజు, పిట్టా సురేష్, గాడు అప్పలనాయుడు, గాడు చిన్నికుమారి లక్ష్మి, వానపల్లి సత్య, గిడుతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎండాడలో ...

మధురవాడ : భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య బస్సు యాత్రను శనివారం భీమిలి నియోజకవర్గంలోని ఎండాడ వద్ద శనివారం కోలాహలంగా సాగింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కళా వెంకట్రావు జెండా ఊపి ఈ యాత్రను ప్రారభించారు. భీమిలి టిడిపి ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, 8వ వార్డు అధ్యక్షుడు శెట్టిపల్లి గోపి ఆధ్వర్యాన యాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎండాడ వద్ద ఏర్పాటుచేసిన సభలో కళా వెంకట్రావు, అర్బన్ జిల్లా టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని, అందుకోసం ప్రతి ఒక్క కార్యకర్తా కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన ప్రజలకు తెలిసేలా భవిష్యత్తు గ్యారంటీ చైతన్య యాత్ర సాగుతుందన్నారు. అనంతరం కోరాడ రాజబాబు, బండారు సత్యనారాయణమూర్తి, పిల్లా గోవింద్, బాబ్జి, గాడు చిన్ని కుమారి, పిల్లా శ్రీను తదితరులు ప్రసంగించారు. ముందుగా 5,7 వార్డుల కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ ఆధ్వర్యాన భారీ బైక్ ర్యాలీతో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాశర్ల ప్రసాదు, ఉల్లి లక్ష్మణరావు, వాండ్రాస అప్పలరాజు, పిల్లా వెంకట్రావు, ఎన్.సత్యనారాయణ, శ్రీను, బి.దొరబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ చైతన్య యాత్ర ఎండాడలో ప్రారంభమై రుషికొండ, ఐటిహిల్స్, మధురవాడ మీదుగా ఆనందపురం వైపు సాగింది. మార్గమధ్యంలో సమస్యలపై సెల్ఫీ దిగుతూ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు.



ఆకాశం అరుణమయం

ప్రజాశక్తి -కోటవురట్ల: ఈ లోకంలో అందమైనది ఏదైనా ఉందంటే అది ఆకాశమనే చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. శనివారం మండల కేంద్రంలో ఆకాశంలో దర్శనమిచ్చిన అందమైన దృశ్యం ఆహుతులను అలంకరించింది. ఇటువంటి దృశ్యాలు దర్శనమిచ్చిన రెండు మూడు రోజుల్లో వర్షాలు కూడా కురుస్తాయని సర్వత్రా చర్చ సాగింది.



ఏర్పాటు చేస్తున్న బోరు

తాగునీటి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-గొలుగొండ:పాతమల్లంపేట పంచాయతీ శివారు గిరిజన గ్రామం బుడ్డడపాడు గ్రామంలో శనివారం తాగునీటి బోరును ఏర్పాటు చేసారు. ఇటీవల నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఈ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సమయంలో గిరిజనలు తాగునీటి బోరు కావాలని కోరారు. వెంటనే బోరు మంజూరు కావడంతో శనివారం బోరును ఏర్పాటు చేసారు. దీంతో గిరిజన ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేసారు.



నివాళి అర్పిస్తున్న ప్రజాశక్తి సిబ్బంది

మహనీయులకు ఘన నివాళి

ప్రజాశక్తి - కూర్మన్నపాలెం

ప్రజాశక్తి సాహితీ సంస్థ పూర్వ బాధ్యులు కీర్తిశేషులు కొరటాల సత్యనారాయణ, మోటూరు హనుమంతురావు, సుప్రసిద్ధ వైద్యులు బిసి రాయ్‌లకు ఆటోనగర్‌లోని ప్రజాశక్తి విశాఖ ఎడిషన్ కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళ్లరించారు. వైద్యుల దినోత్సవం, కొరటాల సత్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. తొలుత ఆ మహనీయుల చిత్రపటాలకు ప్రజాశక్తి పూర్వ ఉద్యోగి జిఎన్.మూర్తి, జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడారు. సమ సమాజ స్థాపనకు ఆ మహనీయులు చూపిన బాటలో అందరూ నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వైద్యులకు సత్కారం

ప్రజాశక్తి- కలెక్టరేట్:ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటి, ప్రజా ఆరోగ్య వేదిక, ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్‌ల యూనియన్‌లో ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా శనివారం పి.వి సుధాకర్ అధ్యక్షతన ప్రజా వైద్యులు డాక్టర్ పి.పి శ్రీనివాసమూర్తి, ఎఎంజి హాస్పిటల్ డాక్టర్ టి. వెంకటేశ్వర్లులను సన్మానించారు. సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజా వైద్యులువై.ఎల్ నర్సింగరావు, పి.ఎ రమణిలను సన్మానించామని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కెవిపి చంద్రమౌళి మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు సంజయ్ కుమార్, జిల్లా కోశాధికారి చంద్రశేఖర్, చౌదరి,కళాధర్ పాల్గొన్నారు.

42వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 42వ వార్డు పరిది రైల్వే న్యూకాలనీ, మసీదు వీధి, కన్నారావు వీధి ప్రాంతాల్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతిశ్రీనివాసరావుతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నుంచి సచివాలయాల ద్వారా కొండవాలు ప్రాంతాలు, మురికివాడల్లో లబ్ధిదారులకు విశిష్ట సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టర్లు ప్రసాద్, నూకరాజు, నాగమణి, బలిరెడ్డి గోవింద్, హరిపట్నాయక్, వసంతల అప్పారావు, బోగవల్లి గోవింద్, షేఖ్ బాబ్జి, మహాదాస్య గోపి, సమ్మెట్ల వెంకటేష్, 42వ వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కథ కచేరి స్వీయ పఠనం

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ సాహితీ ఆధ్వర్యాన లలిత పీఠంలో 'కథ కచేరి' స్వీయ కథ పఠన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదిహేను మందికి పైగా రచయితలు వారి స్వీయ రచన కథలను చదివి వినిపించారు. అన్ని కథలూ ప్రేక్షకులను, ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా విశాఖ సాహితీ అధ్యక్షులు ఆచార్య కోలవెన్ను మలవాసిని మాట్లాడుతూ, సాహిత్య ప్రక్రియలలో కథకు సముచితమైన స్థానం ఉందన్నారు. సామాన్య మానవులను సైతం ఆలోచింపజేసే శక్తి ఒక్క కథలకే ఉంటుందని తెలిపారు. ప్రముఖ కథా రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు మాట్లాడుతూ, సమాజ స్థితిని, గతిని మార్చే శక్తి కథలకు ఉంటుందన్నారు.

ముగిసిన మత్స్యకారుల శిక్షణ

ప్రజాశక్తి -భీమునిపట్నం : వేటాడే సమయంలో ప్రమాదాలు సంభవించేటప్పుడు తమకు తాముగా ప్రాణాల నుంచి ఎలా కాపాడుకోవచ్చు? సహచర మత్స్యకారులను ఎలా కాపాడవచ్చు? అన్న అంశాలపై జివిఎంసి 3వ వార్డు పరిధి బోయివీధి సముద్ర తీరం వద్ద ఆరు రోజుల నుంచి నిర్వహించిన శిక్షణ శనివారంతో ముగిసింది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్) పథకం కింద నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్ఎఫ్‌డిబి) నిధులతో చేపట్టిన శిక్షణలో ఆసక్తి గల 25 మంది మత్స్యకారులు పాల్గొన్నారు. ఐటియుఎస్ కంపెనీకి చెందిన ట్రెనింగ్ డైరెక్టర్ భరత్, ట్రైనర్ సాయితేజ, ఇంఛార్జి ట్రైనర్ కొండలరావు శిక్షణ ఇచ్చారు. ఎఫ్‌డిఒ లావణ్య అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం జరిగింది.